# Phone call between Prime Minister ShriNarendraModi and H.E. Dr. John PombeJoseph Magufuli, President of the United Republic of Tanzania

June 12, 2020

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా అధ్యక్షుడు గౌరవనీయ డా. జాన్ పోంబే జోసెఫ్ మగుఫులి మధ్య ఫోన్ కాల్

జూన్ 12, 2020

యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా అధ్యక్షుడు గౌరవనీయ డా. జాన్ పోంబో జోసెఫ్ మగుఫులితో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో మాట్లాడారు.

దార్-ఎస్-సలామ్‌కు 2016 జూలైలో తన పర్యటనను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు అలాగే టాంజానియాతో భారత్‌కు ముడిపడి ఉన్న సాంప్రదాయపూర్వకమైన స్నేహ సంబంధాల ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. టాంజానియా ప్రభుత్వం మరియు ప్రజల ఆకాంక్షలు మరియు అవసరాలను అనుగుణంగా, తన అభివృద్ధి ప్రస్థానంలో టాంజానియాను భాగస్వామిగా చేసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

కోవిడ్-19 పరిస్థితుల నేపథ్యంలో టాంజానియా నుంచి భారతీయ పౌరులను తరలించడం కోసం టాంజానియా అధికారులు అందించిన సహాయానికి గాను అధ్యక్షుడు డా. మగుఫులికి ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. సమగ్ర ద్వైపాక్షిక బంధాన్ని నేతలు సమీక్షించారు. అభివృద్ధి భాగస్వామ్యం, విద్యా సంబంధాలు, అలాగే భారత్-టాంజానియా మధ్య వాణిజ్యం మరియు పెట్టుబడుల ప్రవాహం వృద్ధి చెందుతుండటం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు, అలాగే ఈ ధోరణులను మరింత వేగవంతం చేసే అవకాశాల గురించి చర్చించారు.

టాంజానియాలో ఈ ఏడాది త్వరలో జరగనున్న అధ్యక్ష మరియు పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని గౌరవనీయ అధ్యక్షుడు మగుఫులి మరియు టాంజానియా ప్రజలకు ప్రధాన మంత్రి తన శుభాకాంక్షలను తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 12, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.